శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** విడవలూరు గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చన, పూల అలంకారణ అర్చకులచే పూజలు చేశారు. భక్తులు వారి మొక్కలు తీర్చుకొనుటకు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. రాత్రి పూలంగి సేవ, పల్లకి సేవ, భజన భక్తమండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా భక్తులు వ్యవహరించారు.

## సమ సమాజ స్వాప్నికులు డా. బి. ఆర్ అంబేద్కర్
## వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** అంతరాలు, అసమానతలు లేని సమాజ స్థాపనే అంబేద్కర్ జీవిత ఆశయమని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి ఘన నివాళులు అర్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అణగారిన వర్గాలకు సమ న్యాయం అందించే దిశగా భారత రాజ్యాంగంలో అంబేద్కర్ అనేక అంశాలకు చోటు కల్పించారని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. నిర్లక్ష్యానికి గురైన అన్ని వర్గాల హక్కుల కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు జీవితాంతం పోరాడారని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. సమాజంలోని అట్టడుగు స్థాయి సాధికారత కోసం అంబేద్కర్ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా పురుషుడిగా భారతదేశంలో అంబేద్కర్ స్థానంచిరస్మరణీయమన్నారు. అణగారినవర్గాల సాధి కారతకు అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సామాజిక అసమానతలను తొలగించి వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని వారు తమ సందేశంలో పేర్కొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభనుచాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్13 ప్రభాతవార్త** ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటిచెప్పి శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అభినందించారు. ఆదివారం మునుసూరులోని ఆయన నివాసంలో విద్యార్థినులకు కేకులు పెట్టి అభినందించారు. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 991/1000 మార్కులతో ద్వితీయస్థానంలో కావలి పట్టణంలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థిని ఎస్‌కె.సోనియాసుల్తానాను, ఫస్టియర్ విద్యార్థులు బి.చైతన్య (464/470), ఐ.రీతూప్రియ (464/470)లను ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఏప్రిల్13 ప్రభాతవార్త** కావలి పట్టణ పాతవూరు దొడ్లవారి వీధిలో వేంచేసిఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటి బాధ్యులు, పూజారులు ఆయనను ఘనంగా సత్కరించారు. అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా వడ్డించారు. అందరిని పేరుపేరునా పలకరించారు. ఆయన వెంట వైసిపి నేతలు, ఆప్రాంత వాసులు పాల్గొన్నారు.

## రికార్డులమీద రికార్డులు సృష్టిస్తున్న శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల




కావలిరూరల్, ఏప్రిల్13 ప్రభాతవార్త ఇంటర్మీడియట్ పరీక్షాఫలితాలలో కావలి పట్టణంలో రికార్డులమీద రికార్డులు సృష్టిస్తూ సామాన్య విద్యార్థులచేత అసాధరణ ఫలితాలను సాధించడమేకాకుండా టౌన్‌ఫస్టులు, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధిస్తున్న కళాశాల శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల అని కావలి నియోజకవర్గ శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి పుల్లారెడ్డినగర్‌లోని శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు టౌన్‌ఫస్ట్, అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా ఆదివారం కళాశాల డైరక్టర్ కోట సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపిసి సీనియర్ ఇంటర్ విద్యార్థిని కె.లక్ష్మిహరిత 991, ఎంపిసి జూనియర్ ఇంటర్ విద్యార్థిని వై.పూజితచౌదరి 466, సీఈసీ జూనియర్ ఇంటర్ విద్యార్థిని కె.శ్రీవాణి 484, ఎంఈసీ జూనియర్ ఇంటర్ విద్యార్థి వి.రత్నశ్రీరెడ్డి 480 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గా నిలిచిన విద్యార్థులను, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీల్డ్‌లను అందచేసి అభినందనలు తెలియచేసి మాట్లాడారు. కావలి మరియు పరిసర ప్రాంత విద్యార్థులు తలెత్తుకుని తిరిగే విధంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రానున్న రోజుల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనపరచి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని తెలియచేశారు. డైరక్టర్ కోటా సురేంద్రరెడ్డి మాట్లాడారు. గత సంవత్సరం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి ఇచ్చిన మాటప్రకారం టౌన్‌ఫస్ట్ సాధించడమే కాకుండా, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేందుకు కృషిచేసిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్, కావలి నియోజకవర్గ టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ సంచులు వద్దు.. గుడ్డసంచులు ముద్దు...



**కావలిరూరల్, ఏప్రిల్13 ప్రభాతవార్త** ప్లాస్టిక్ సంచులు వద్దు... గుడ్డసంచులు ముద్దు... అని కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలియచేశారు. కావలి పట్టణంలోని రైతుబజార్ సెంటర్‌నందు కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుడ్డసంచుల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్, తోట వెంకటేశ్వర్లు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులు వాడకుండా గుడ్డసంచులు వాడాలని, అదే విధంగా ఈ గుడ్డసంచులను తీసుకున్న ప్రజలు తమ ఇరుగుపొరుగువారికి కూడా అందచేయాలని కోరారు. కూరగాయల మార్కెట్ లేదా ప్రొవిజన్‌షాపుకు వెళ్లేటపుడు ఈ గుడ్డసంచులను తీసుకువెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ సంచులలో వేడి పదార్థాలు వేసినట్లయితే సంచులలోని రసాయనాలు మనం తినే ఆహారపదార్థాలలో కలిసి తద్వారా క్యాన్సర్‌కు కూడా ప్లాస్టిక్ సంచులు కారణమవుతాయని తెలియచేశారు. భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియచేశారు. ఈ సందర్భంగా గుడ్డసంచులకు విరాళాలు అందచేసిన దాత సిహెచ్‌వి రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, సిహెచ్ శారద, దాత సిహెచ్‌వి రాజశేఖర్, జిల్లా కమిటి కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, కె.హరినారపరెడ్డి, షేక్.ఖాదర్‌బాష, శ్రీకర్ల వెంకయ్య, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు పాల్గొన్నారు.

# నగరంలో అట్టహాసంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర
## భారీగా పాల్గొన్న పురవాసులు



**నెల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త విద్య** నగరంలోహిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ హనుమాన్ భక్త శోభాయాత్ర అట్టహాసంగా జరిగింది. ఆదివారం మధ్యాహ్నం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత నగరంలోనిస్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి శోభాయాత్ర ప్రారంభమై కొండాయపాలెం గేట్ సెంటర్, ఎంజీబీ మాల్, కేవీఆర్ పెట్రోల్ బంకు, ఆర్టీసీ బస్టాండు, వీఆర్‌సీ సెంటర్, గాంధీబొమ్మ, శివాజీ సెంటర్, ఏసీ సెంటర్, కనకమహల్ మీదుగా ఆత్మకూరు బస్టాండు, స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాల వరకు ఈ శోభాయాత్ర కొనసాగింది. ఈ శోభాయాత్ర బైక్ ర్యాలీలో పురప్రముఖులు, మహిళలు,యువత తోపాటు భారీగా హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. జై శ్రీరామ్ జై జై శ్రీరామ్‌నామస్మరణాలతో సింహపురి మార్మోగిపో యింది. ర్యాలీలో హనుమంతుని వేషధారణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే చిన్నారులు కూడా పలు రకాల వేషధారణలతో ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర నడుమ బాణాసంచా కాలుస్తూ, డీజే వాయిద్యాలతో సందడి చేశారు. ఈ యాత్రలో పాల్గొన్న భక్తులు చివరిగా ఆర్.ఎస్.ఆర్ మున్సిపల్ పాఠశాలలో గోవిందమాల కమిటీ ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిమను ఏర్పాటు చేశారు. భక్తులు వెంకటేశ్వరస్వామిని దర్శించి స్వామి వార్ల ప్రసాదాలు స్వీకరించారు. శోభాయాత్ర ముగిసేంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక సభ్యులు మాట్లాడుతూ బుద్ధికి, కార్యసిద్ధికి, స్వామి భక్తికి, పరాక్రమానికి హనుమంతుడు నిదర్శనమ మన్నారు. ప్రతీ ఏటా నిర్వహిస్తున్న శోభాయాత్రలకు భక్తుల నుంచి విశేష స్పందన , ఆదరణ లభిస్తుందన్నారు. విజయవంతనికి కృషి చేసిన అందరికి ధన్యవాదాలు తెలియ జేశారు. హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులతో పాలన చేయాలంటే సహించేదిలేదు..!

◆ కావలిలో అరాచకాలు బాగా పెరిగిపోయాయి..!!
◆ కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి




**కావలి, ఏప్రిల్13 ప్రభాతవార్త** అక్రమ కేసులతో ప్రజాపరిపాలన చేయాలంటే అది ఏమాత్రం సాధ్యంకాదని, ఎన్నికేసులు పెట్టినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, కావలిలో అరాచక పాలన కొనసాగుతున్నదని కావలి వైసిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తనదైనశైలిలో తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. కావలి పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో ఆదివారం వైసిపి నేతలతో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కావలి మున్సిపాలిటి పరిధిలో 123 ఎకరాలు ప్రభుత్వభూమి ఉందని మీరు పదేపదే చెబుతున్నప్పటికి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఎన్నోసార్లు మీడియాద్వారా తెలియచేశానన్నారు. ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోవడంలో అధికారులకు దమ్ము, ధైర్యంలేదని దుయ్యబట్టారు. ఆ ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకునేందుకు నన్ను పిలిచినా నేనువచ్చి నిలబడతానన్నారు. ఆ భూమిని స్వాధీనపరుచుకుని కంచె వేసి కాపాడాలని అధికారులను ఎన్నోసార్లు అడగడం జరిగిందని వారిలో స్పందన కరువైందని విమర్శించారు. ఎవరితో రహస్య ఒప్పందనాలు కుదుర్చుకున్నారో తెలియదని మరోసారి నాపై నిందలువేస్తే సహించేదిలేదని తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. ప్రభుత్వభూమిని స్వాధీనం చేసుకోలేక "నవ్విపోదురుగాక నాకేంటిసిగ్గు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందన్నారు. ప్రశ్నించినవారిపై అక్రమకేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సూపర్ సిక్స్ ఫలితాలపేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆ పథకాలు ప్రజలకు ఎప్పటిలోగా అందచేస్తారో తెలపలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకివచ్చి సంవత్సరంకాకముందే 71 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు బాగా అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ జాబితాలో కావలి ఎమ్మెల్యే పేరుకూడా ఉందన్నారు. కావలి నియోజకవర్గంలో 30వేల మెజారిటీ వచ్చిందని చెప్పుకునే ఈ పెద్దమనుషులకు ఈసారి ఆ మెజారిటీ హుష్‌కాకేనని ప్రతాప్‌రెడ్డి జోస్యం చెప్పారు. కావలిలో గ్రావెల్‌మాఫియా, యిసుకమాఫియా, రేషన్‌మాఫియా యథేచ్ఛగా కొనసాగుతుందని ఆరోపించారు. రుద్రకోట దగ్గర ఉన్న గ్రావెల్‌కొండను గుండుసున్నా చేశారని తెలిపారు. ఈ గ్రావెల్‌మాఫియాను అడ్డుకునేందుకు తాను ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, ఎన్నికేసులుపెట్టి జైలుకు పంపినా భయపడేదిలేదని హెచ్చరించారు. అలాగే కావలిలో వార్తలురాసే విలేకరులను బెదిరించి వారిపై కేసులుపెట్టి రౌడీషీట్లు ఓపెన్ చేయిస్తున్నా రని ఆయన మండిపడ్డారు. దళిత విలేకరులపై ప్రత్యేకంగా కక్ష సాధిస్తున్నారని, బోగోలు మండలానికి చెందిన మహిళా రిపోర్టర్‌పై 5 అక్రమకేసులు బనాయిస్తే, ఇంకొక ఎస్సీ విలేకరిపై 3 కేసులు బనాయించి దాడికూడా చేశారన్నారు. మీడియా మునుగులో ఉండే కొంతమంది వ్యక్తులు సోషల్‌మీడియాలో అసభ్యపదజాలాలతో కించపరుస్తూ పోస్టులు పెడుతున్నా పోలీసులు చూస్తూ ఊరుకుంటున్నారని తెలిపారు. అదే ఎవరైనా కౌంటర్‌చేస్తే వారిపై అక్రమకేసులు బనాయిస్తున్నారని తెలిపారు. అసలు పాలన ఎమ్మెల్యే చేస్తున్నారా.. మీడియా ముసుగులో ఉండేవారు చేస్తున్నారా.. అన్నదే అర్థంకావడంలేదని మండిపడ్డారు. కావలి డీఎస్పీ ఓ పెద్ద అసమర్థుడని, మీడియా ముసుగులో ఉండేవారికి దాసోహం అయ్యారని, అసలు ఏమిజరుగుతుందో తెలుసుకోకుండా ఏకపక్షనిర్ణయాలు తీసుకుంటే సహించేదిలేదని హెచ్చరికలు చేశారు. షేర్‌ట్రేడింగ్ పేరుతో వందకోట్లపైచిలుకు స్కామ్ జరిగి ప్రజలను మోసగించినవారిపై చర్యలులేవని, ఈ స్కామ్‌లో పోలీసుఅధికారులు కూడా ఉన్నారన్నారు. వార్తలు వస్తే అలాంటికేసులు ఛాలెంజ్‌గా తీసుకుని ప్రజలకు న్యాయంచేయక దారినపోయేవారిపై తప్పుడు కేసులుపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు.

**కావలిలో అభివృద్ధి అంతా తమపాలనలోనే...**

కావలిలో వైసిపి ప్రభుత్వ పాలనలో తన హయాంలో జరిగిన అభివృద్ధేతప్ప ప్రస్తుత పాలకులు చేసిందేమీలేదని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. ఉదయగిరి బ్రిడ్జి మరమ్మత్తులను హైవే కాంట్రాక్టువర్క్‌వారు చేస్తుంటే మీరేదో చేయించినట్లు డబ్బాకొట్టుకోవడం ఏమిటన్నారు. చేసేది గోరంత, చెప్పుకునేది మాత్రం కొండంత అని ఎద్దేవా చేశారు. మంచి పరిపాలనచేస్తే అభినందిస్తామని, అరాచకాలు చేస్తే ప్రశ్నిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ పదినెలల్లో ఏమి సాధిస్తే ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టారో అర్థం కావడంలేదన్నారు. సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఆడగకూడదని నాయకులకు హెచ్చరికలు కూడా చేశారన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరికలు చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఎవరి హయాంలో పూర్తయిందో ఈ ఎమ్మెల్యేకే తెలుసునన్నారు. ఆ కాంట్రాక్ట్ చేసిందికూడా ఈ ఎమ్మెల్యేనని గుర్తుచేశారు. జగనన్న ప్రజలకు ఇచ్చిన సంక్షేమపథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. మళ్లీ జగనన్న పాలనకోసం ప్రజలు నిరీక్షిస్తున్నారన్నారు. వైసిపి సీనియర్ నాయకులు కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, దామిశెట్టి సుధీర్‌నాయుడు, బోగోలుమండల కన్వీనర్ మద్దిబోయిన రఘు, మాజీ ఎఎంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కనపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, ఎస్వీ దయాకర్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు (జివి), పార్థు, అయ్యవారు కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుని ఆశీస్సులతో కోరుకున్నవి నెరవేరుతాయి



**నెల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త-వైద్యం** శ్రీరామచంద్రుల వారి ఆశీస్సులు ఉంటే మనం కోరుకున్నది తప్పక నెరవేరుతాయని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని బాలాజీ నగర్‌లో సీతారాముని రథోత్సవం కన్నుల పండుగ సాగింది. రామాలయం నుంచి నగర వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. భారీ భక్తజన సందోహం మధ్య సాయి దర్బార్ భక్తుల కోలాటాల మధ్య, మిరిమిట్లు గొలిపే బాణసంచా ధ్వనులతో ,మంగళవాయిద్యాలతో బాలాజీ నగర్ ఏసీ నగర్ ప్రజలకు శ్రీరామచంద్రుడు సీతమ్మతో కలిసి దర్శనమిచ్చారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు, విభిన్నమైన డ్రమ్స్ అందరిని అలరించాయి. కోటంరెడ్డి దంపతులు భక్తులతో కలిసి కోలాటమాడారు. అనంతరం కోటంరెడ్డి నృత్యం చేసి భక్తులను ఉత్సాహపరిచారు. సీతా రాముని రథోత్సవంలో ప్రతి ఏటా తనను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ పేరు మీద రెండు లక్షల విలువైన వెండిని స్వామివారికి అందించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది కంటే వచ్చే ఏడాది ఇంతకుమించి రథోత్సవం నిర్వహిస్తామని, శ్రీరామచంద్రుని ఆశీస్సులు ఉంటే అనుకున్నవి వాటంతట అవే జరుగుతాయని కోటంరెడ్డి అన్నారు. బాలాజీ నగర్, ఏసీ నగర్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని. ఈ ప్రాంతాలఅభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు వెల్లడించారు. నెల్లూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి ద్వారా జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే శక్తి సామర్థ్యాలను శ్రీరామచంద్రుడు తనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మంత్రి నారాయణ సహకారం మరువలేనిది అన్నారు. తనకు నుడా ఛైర్మన్ పదవి రావడానికి సహకరించిన సీఎం చంద్రబాబు నందమూరి బాలకృష్ణ, ఇతర మంత్రులు ప్రజాప్రతినిధులకి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు మస్తానయ్య, ఎస్‌వి రత్నం, అమరా మో హన్ రావు, ఎంపీ ఆంజనేయులు, స్థానిక టీడీపీ నేతలు, భారీగా భక్తులు హాజరయ్యారు.

## శ్రీ మేథా నృత్యకళానిలయం
# చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే

**కావలి, ఏప్రిల్13 ప్రభాతవార్త** హైదరాబాద్‌కు చెందిన భారతిఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో 4218 మంది చిన్నారులు ప్రదర్శించిన అతిపెద్ద కూచిపూడి నాట్యానికి గిన్నిస్‌వరల్డ్ రికార్డు లభించింది. అందులో భాగస్వాములైన కావలికి చెందిన శ్రీ మేథా నృత్యకళానిలయం చిన్నారులను ఆదివారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వారు సాధించిన మెడల్స్, సర్టిఫికెట్లను ఎమ్మె ల్యే చూసి హర్షం వ్యక్తం చేశారు. మాట్లాడారు. మున్ముందుకూడా కావలికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు. నాట్యగురువును దుశ్శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ



ఎఎంసిఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు,టిడిపినేత జ్వాలాచంద్ర,చిన్నారులు,వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అశోక్ రెడ్డి సేవా సమితి సేవలు స్ఫూర్తిదాయకం




**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమంలో ఎల్లవేళలా ముందంజలో ఉండే అశోక్ రెడ్డి సేవా సమితి నిర్వాకులు ఈ వేసవిలో ఈ కూడలిలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం ఇతలకు స్ఫూర్తిదాయకమని హైటెక్ ఫార్మా అధినేత వెంకటరమణారెడ్డి తెలిపారు కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం పంచాయతీ సాలు చింతల సెంటర్ ప్రాంతంలో ఉన్న కూడలిలో అశోక్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు దీనిని పోతిరెడ్డి పాలెం గ్రామ దత్త నాయకులు తిరుమూర్ అశోక్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే సూచనల మేరకు ఈ వేసవిలో ఈ కూడలి ప్రాంతంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇప్పటికే సేవ సమితి ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించి అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నాగరాజు ఆది శేషారెడ్డి జి సురేష్ ఎస్ కే జహంగీర్ టి అంకయ్య మధుసూదన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రావు గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

# 35 లక్షల తో సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ



**సీతారామపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో 35 లక్షల రూపాయాలతో సిసి రోడ్లు నిర్మాణానికి ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జనరల్ ఫండ్ నిధులతో సంజీవ్‌రెడ్డి నగర్ పది లక్షలు, బాలాయపల్లిలో పది లక్షలు, బెడుసుం ల్లిలో 5 లక్షలు, నాగరాజు పల్లిలో 5 లక్షలు, మారంరెడ్డిపల్లిలో 5 లక్షలతో సిసిరోడ్లు అరుగులు త్రాగునీటి పథకాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గా ప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, బాలినేని మాబయ్య, లకిడి బ్రహ్మయ్య, కొట్టి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయండి

## అగ్నిమాపక శాఖాధికారి టి. విజయ వరకుమార్

**పొదలకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఏప్రిల్ 14 నుండి 20వ తేది వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని స్థానిక అగ్నిమాపక శాఖాధికారి టి విజయ వర కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో అగ్నిమాపక వారోత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం స్థానిక ఫైర్ ఆఫీస్ లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. వేసవికాలంలో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన, వాటి నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ చేస్తామన్నారు. అలాగే అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసర నంబర్లను 08621 225202 లేదా సెల్ నంబర్ 9963734828 సంప్రదించాలన్నారు. అలాగే సోమవారం కార్యక్రమ ప్రారంభానికి పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

# 11 కె.వి విద్యుత్ తీగల మధ్య ఇల్లు నిర్మాణం ఎలా..



**విడవలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండలంలోని అన్నారెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించుకుంటున్న పక్కా ఇల్లు లబ్ధిదా రులు విద్యుత్ తీగలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లను రూపాయి రూపాయికి కూడా పెట్టుకు ని ఇల్లు నిర్మాణం చేస్తుంటే విద్యుత్ తీగలు భయభ్రాంతులకు కురిచేస్తున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగల సమస్యను సంబంధిత సబ్ స్టేషన్ అధికారులకు తెలియపరచి 11 కె.వి విద్యుత్ తీగల స్తంభాన్ని మరో చోటకి మార్చాలని పలుమార్లు విన్నవించడం జరిగింది. కానీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం కాలయాప్తం చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విద్యుత్ తీగల వలన ఇల్లు నిర్మాణం పూర్తి చేయలేమని లబ్ధిదారులు మనస్థాపానికి గురవుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నతి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# భూమన టీటీడీపై అసత్య ప్రచారం

**విడవలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర, అదో నలరాయి. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వర స్వామి పై అనేక విమర్శలు చేసిన భూమన అదేవిధంగా మరోసారి కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ భూమన చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. భూమన ప్రెస్ మీట్‌లో ఆవులు చనిపోయినట్లు సమావేశంలో చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడే కాదు. ఎక్కడోవో.. వాటిని అడ్డుపెట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

# అపస్మాసాట్ ఒలంపియాడ్‌లో శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



**అనంతసాగరం, ఏప్రిల్13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ విద్యార్థులు అపస్మాసాట్ ఒలంపియాడ్‌లో అద్భుతమైన ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ఆదివారం గుంటూరులో ఈ-అభ్యస్ నిర్వహించిన అపస్మసాట్ ఒలంపియాడ్‌లో ప్రధమస్థానాలు సాధించిన 5వ తరగతికి చెందిన టి.లోకేష్, 7వ తరగతికి చెందిన బి.వెంకటసాయి తన్విత లు అపస్మ రాష్ట్ర అధ్యక్షుడు తులసిదాస్ ప్రనసాద్ అభినందించి బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ గోలిప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విపరీతమైన గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్థంభాలు



**మర్రిపాడు, ఏప్రిల్13, ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిధిలో ఆదివారం సాయంత్రం భీకర గాలులు వీచాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా గాలులు వీయడంతో రామానాయుడుపల్లిలో చెట్లతోపాటు విద్యుత్ స్థంభాలు విరిగిపడ్డాయి. మండల పరిధిలో చిరుజల్లులతోపాటు దుమ్ముధూళి రావడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడ్డారు. అనంతరం రామానాయుడుపల్లి లో శ్రీరామనవమి వేడుకలు జరుగుతుండడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బంధువులు, మిత్రులతోపాటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి రామానాయుడుపల్లిలో మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగేలా చూడాని స్థానిక ప్రజలు కోరారు.

# విద్యుత్ కోత

**నెల్లూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త-వైద్యం :** నగర నియోకజకవర్గంలో వేణుగోపాలస్వామి, రామాలయం రథోత్సవంల సందర్భంగా సోమవారం మూలపేటలోని వేణుగోపాలస్వామి రథోత్సవం కారణంగా కొండదిబ్బ, అలంకార్ సెంటర్, బ్రాహ్మణ వీధి, రాజా వారి వీధి, శివాలయం సెంటర్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అదే విధంగా స్టోన్ హౌస్ పేటలోని రామాలయం రథోత్సవం కారణంగా శివాలయం వీధి, రేబాలవారి వీధి, పప్పుల వీధి, తడికల బజార్, ఎన్‌డీఆర్ లేఅవుట్ పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గురుకులంలో ప్రవేశ పరీక్షలకు భారీగా తరలివచ్చిన విద్యార్థినులు




**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని కోదూరు పంచాయతీలో ఉన్న మహాలక్ష్మీపురం గ్రామ సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురు కులం పాఠశాలలో ఆదివారం ఐదో తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రవేశ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలు ఐదో తరగతి తరగతి పిల్లలకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. ఇంటర్మీడియట్ పిల్లలకు మధ్యాహ్నం నుంచి 4.30గంటల వరకు జరిగాయి. గురుకులం పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలు సందర్భంగా పిల్లల తల్లిదండ్రులతో గురుకులం పాఠశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఐదో తరగతి విద్యార్థులలో 124 మందికి గాను 108 మంది హాజరయ్యారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులు 286 మందికి గాను 196 మంది హాజయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మహానేత చెంచురామయ్య - ఎమ్మెల్యే



**ఉదయగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఉదయగిరి మాజీ శాసనసభ్యులు గండిపాలెం జలాశయ సాధన కర్త మరపురాని మహానేత చెంచురామయ్య అని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొనియాడారు. ఆదివారం స్థానిక చెంచురామయ్య నగర్‌లో మాజీ శాసనసభ్యులు చెంచురామయ్య 23వ వర్ధంతికి ఆయన ముఖ్య అత్యధిగా విచ్చేశారు. ముందుగా చెంచు రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత భౌగోళిక స్థితిగతులను ఆనాడే అంచనా వేసిన చెంచు రామయ్య గండిపాలెం రిజర్వాయర్ కోసం గట్టిగా పట్టుబట్టి సాధించారని ఆ ప్రాజెక్టు లేకపోయి ఉంటే అసలు ఉదయగిరి మండలానికి నీరు ఉండేవా అని ప్రశ్నించారు. ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం పరితపించిన చెంచురామయ్య భావితరాలకు ఆదర్శమని సమితి ప్రెసిడెంట్‌గా పని చేసి శాసనసభ్యులుగా గెలుపొందాలని ఆయనకు మంత్రి పదవి ఇస్తామన్నా కూడా నాకు గండిపాలెం రిజార్వాయర్ పూర్తి చేస్తేనే లేకపోతే ఎమ్మెల్యే పదవి కూడా నాకు వద్దు అని చెప్పిన గొప్ప వ్యక్తి చెంచు రామయ్య అని ఆయన అన్నారు. త్వరలోనే గండిపాలెం జలాశయంపై చెంచురామయ్య విగ్రహానికి శ్రీకారం చుడతామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గండిపాలెం రోడ్డులో ఉన్న బైపాస్ సర్కిల్‌ను చెంచు రామయ్య సర్కిల్‌గా నామకరణం చేసేందుకు ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని రకాల అనుమతులకు సహాయ సహకారాలు అందిస్తానని కూడా అన్నారు. ఉదయగిరి మండలం ఉదయగిరి పట్టణం హైవే నిర్మాణం వల్ల మారుమూలకు జరిగిపోయిందని హైవే పరిసరాల్లో ఒక చిన్న పట్టణం రూపొందిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన అడుగుజాడల్లో నడిచి ఉదయగిరి ప్రాంతానికి ఇరిగేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు.

# ఉదయగిరి కరెంటు ఆఫీసు ఎదుట లోఓల్టేజి సమస్య



**ఉదయగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఉదయగిరి కరెంటు ఆఫీసు కూత వేటు దూరంలోని ఎస్టీ కాలనీ, మంగళగిరి కాలనీ, స్టేట్ పేట కాలనీలలో గత 8 నెలలుగా లోఓల్టేజి సమస్య నెలకొంది. కరెంటు ఆఫీసు కూత వేటు దూరంలో సుమారు 150 కుటుంబాలు నివసిస్తున్నారు. లోఓల్టేజి సమస్యతో ఫ్రిజ్‌లు, ఏసీలు కూలర్లు ఫ్యాన్లు పలు విద్యుత్ ఉపకరణాలు కాలిపోతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. వేసవి కాలంలో ఉక్కపోతతో అల్లాడుతున్నామని ఇప్పటికైనా జిల్లా విద్యుత్ అధికారులు స్పందించి లోఓల్టేజి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

# 100శాతం ఫలితాలు సాధించిన ఉలవపాడు కేజీబీవీ బాలికలు



**ఉలవపాడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కిలారి సింధు తెలియజేశారు. 12వ తేదీ ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాఠశాల విద్యార్థినులు కృషితో, పట్టుదలతో తమ ప్రతిభను చాటారు. ఎంపీసీ ఈ సంవత్సరం మొత్తం 15మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బి.భవాని అత్యధికంగా 938/1000 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులు మొత్తం 26 మంది విద్యార్థినులలో 21మంది ఉత్తీర్ణత సాధించి, 80.76 శాతం ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. ఇందులో సీహెచ్ లావణ్య అత్యధికంగా 403/470 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు విద్యార్థినుల కృషికి, టీచర్ల అంకితభావానికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నాయని విద్యార్థినుల భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆశిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలియజేశారు. పాఠశాలకు బదిలీపై వచ్చిన మొదటి బ్యాచ్‌లోనే 100శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు మంచి ప్రతిభ చూపటం పట్ల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ గ్రామస్తులు ప్రిన్సిపాల్‌ను ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని, విద్యార్థినులను అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వివేకానంద విజయభేరి



**వింజమూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ వివేకానంద కళాశాల ఇంటర్ విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విజయభేరి మోగించారు. కళాశాలకు చెందిన ఎస్.వెంకట నందకిషోర్ 1000 మార్కులకు గాను 985 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ఎస్.స్రవంతి 881, ఎన్.లక్ష్మి 981, వై.విష్ణు 977, వి.ధనుష్ 977, నుసం తాజునిషా 916 మార్కులతో తమ ప్రతిభను చాటారు. అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ లో బి.వైష్ణవి 470 మార్కులకు గాను 466, పి.మన్విత 466 మార్కులు ఎం.వైష్ణవి 465 మార్కులు, పి.నవ్య 464 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. అదే విధంగా బైపీసీ గ్రూపు నందు ఎస్కే సమ్రీన్ 440 మార్కులకు గాను 426 మార్కులు సాధించి తమ సత్తాను చాటిందని ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎం.గోపాల్‌రెడ్డి, ఆర్వి కృష్ణారెడ్డి, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

# చిట్టేటిమిట్టలో తెలుగుదేశం సభ్యత్వ కార్డులు పంపిణీ



**వింజమూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ చిట్టేటిమిట్ట గ్రామంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాస నాయుడు, తెలుగుదేశం సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఈ కార్డులకు ట్యాగులు కూడా కలిపి రావడంతో వాటిని కార్యకర్తలచే ధరింపచేశారు. అనంతరం గూడ నర్సారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 92 వేల తెలుగుదేశం సభ్యత్వాలను ఎమ్మెల్యే ఒకాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదు చేయడమైందని ఆయన అన్నారు. గతంలో కంటే ప్రస్తుతం రెట్టింపు స్థాయిలో సభ్యత్వ నమోదు జరిగిందన్నారు. వింజమూరు మండలంలో 9400 సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదు జరిగాయన్నారు. ఈ సభ్యత్వాలు వలన ప్రమాదంలో మరణించిన వారికి రూ.500000 సహజ మరణానికి రెండు లక్షలు అందజేస్తారన్నారు. కనుక ఈ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలతో సుపరిపాలన జరుగుతుందన్నారు. రాష్ట్రం పరిశ్రమల హబ్‌గా తయారవుతుందన్నారు. భవిష్యత్తులో ఉదయగిరిలో అనేక పరిశ్రమలో రానున్నాయని తెలిపారు. అందుకు కాకర్ల కృషి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు ఉన్నారు.

# ఘనంగా అయ్యవారిపల్లె పాఠశాల వార్షికోత్సవం

## తరగతి గదిలోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాది



**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు తగిన పునాది తరగతిగదిలోనే ప్రారంభ మవుతుందని స్థానిక ఎంఈవో బండి గోవిందయ్య అన్నారు. ఇందుకు ఉపాధ్యా యుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఆయన వివరిం చారు. శనివారం మండలంలోని అయ్యవా రిపల్లె ప్రాథమికోన్నతపాఠశాల వార్షికో త్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల చిత్తశుద్ధి, అంకితభావం విద్యార్థుల్లో క్రమశిక్షణకు, ఉత్తమ ఫలితాలకు దోహదపడుతుందన్నారు. తద్వారా విద్యార్థులు ప్రయోజకు లవుతారని తెలిపారు. తద్వారా సదరు ఉపాధ్యాయలకు ప్రజామన్ననలు లభిస్తాయన్నారు. ఇందుకోసం ప్రభుత్వ పథకాలు చక్కగా ఉపయోగపడతాయని గోవిందయ్య అన్నారు. అనంతరం కొండాపురం ఎంఈవో రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతోకూడిన విద్యాబోధన చేయాలన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించెందకు ప్రభుత్వ పథకాలు ఉపయోగపడతాయన్నారు. ఎంఈవో-2 మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈ పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయులు కృషి ప్రశంసించారు. విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూచుకోవాలన్నారు. స్థానిక ఎస్సై కె.ఎం నాయుడు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఈవిటీజింగ్ తదితర అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు హనుమంతరావు మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు పూర్వవిద్యార్థుల సహకారం మరువలేనిదన్నారు. ఆయన గేయాల తోకూడిన ప్రసంగం ప్రేక్షకులను ఆకర్షించింది. అనంతరం పలువురు గ్రామస్తులను, ఉపాధ్యాయులును మెమొంటోలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, శివకుమారి, ప్రసన్నకుమారి, రజిత, పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబాలో ప్రవేశగడువు 21వరకు పెంపు

**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** స్థానిక కస్తూరిభావిద్యాలయంలో 11,12 తరగతుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ధరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 21వ తేదీవరకు గడువు పెంచినట్లు ప్రిన్సిపల్ జి.గోవర్ధిని తెలిపారు. ధరఖాస్తులను ఏపీకెజీబీవీ.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ధరఖాసు_చేసుకోవాలని ఆమె సూచించారు. పూర్తి వివరాలకు పోలినేనిపాలెం వద్దగల కస్తూరిబా విద్యాలయంను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# అల్లూరు లో రేషన్ బియ్యం అందలేదని ఆందోళన

**అల్లూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు పొంగూరు వారి వీధిలో పది కుటుంబాలకు రేషన్ బియ్యం అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు స్థానికుల వివరాలు మేరకు ప్రతినెల 10 తేదీన రేషన్ బియ్యం సరఫరా చేసే వాహనం ద్వారా ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నారని ఈనెల 10వ తేదీ దాటిన రేషన్ బియ్యం పంపిణీ కాలేదు అని వాహనం ద్వారా ఉచిత బియ్యం సరఫరా చేసే వ్యక్తిని అడగ బియ్యం స్టాక్ లేవని వస్తే ఇస్తాము అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పగా అదే ప్రాంతంలోని రేషన్ దుకాణ నికి పది కుటుంబాలు వారు వెళ్లి రేషన్ బియ్యం ఇవ్వాల్సిందే అని అడగ్గా మేము రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనదారులకు మాత్రమే బియ్యం ఇస్తామని తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు శనివారం నుండి వరుస సెలవులు కావడంతో తాసిల్దార్ కు సైతం ఫిర్యాదు చేయలేకపోయామని మంగళవారం నాడు రేషన్ బియ్యం అందని బాధితులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహారించుకోవాలి



**బిట్రగుంట ఏప్రిల్ 13 (ప్రభాతవార్త ):** కేంద్రప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహారించుకోవాలని మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు. మండల సిపిఎం కార్యాలయం లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వంటగ్యాస్ పెంపు వల్ల పేదల పైన పెనుభారం పడిందన్నారు. రాష్ట్రములో కూడా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ తోపాటు పలు హామీలు అమలు చేయకపోగా పన్నులభారం మోపిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు ఉపశమహరించుకోకపోతే సిపిఎం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. విలేకరుల సమావేశం లో సిఐటియు మండల కార్యదర్శి చల్లా. నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం



**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీ ్మ నగర్‌లో ఉన్న పరిసపోగు వందనం మెమోరియల్ సెంట్రల్ బాప్టిస్ట్ చర్చిలో మట్టల ఆదివారం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు మట్టలను చేబుని క్రీస్తు గీతాలతో ఆలపిస్తూ కోవూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు ఈ ర్యాలీ కార్యక్రమం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది .

# పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం



**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరు ప్రొబిషన్ ఎక్సైజ్ కార్యా లయంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పి శ్రీనివాసులు కు ప దోన్నతి లభించింది. ఆయనకు ఎక్సైజ్ ఎస్సైగా పదోన్నతిక ల్పిస్తూ ఈ మేరకు ఉదయగిరి ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సైగా రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వచ్చాయి ఈ మేరకు ఆదివారం ఆయనను ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ కిషోర్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు విధి నిర్వహణలో అంకితభావమే శ్రీనివాసులు పదోన్నతి కారణమని ఈ సందర్భంగా సిఐ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు ఓ ప్రతాప్ కుమార్ మహబూబ్ బాషా. హెడ్ కానిస్టేబుల్ రాజు . విసి నరసింహ రావు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఎంవి రమణయ్య వివిఎస్ ప్రసాద్ మురళీకృష్ణ మాల్యాద్రి డ్రైవర్ తులసి తదితరులు ఉన్నారు

# వైశ్యనేత గ్రంధి సేవలు నిరుపమానం

## కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటి నేతలు

**కావలి, ఏప్రిల్13 ప్రభాతవార్త కావలి** మాజీ మున్సిపల్ ఛైర్మ న్, మాజీ ఎఎంసి ఛైర్మన్, ఆర్య వైశ్యనేత గ్రంధి యానాదిశెట్టి సేవలు నిరుపమానమని కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటి నేతలు కొనియాడారు. ఆదివారం శ్రీపొట్టి శ్రీరాములు సెంటర్‌లోని కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని గ్రంధి కాంశ్య విగ్రహానికి వైశ్యనేతలు పూలమాలలువేసి నివాళులర్పించారు. కావలి కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నేతలు మాట్లాడారు. కావలి ప్రాంతంలో అందరివాడుగా, మరీముఖ్యంగా వైశ్యనేతలకు అండగా నిలిచిన మహనీయులు గ్రంధి యానాదిశెట్టి అన్నారు. దాదాపు 30 సంవత్సరాలపాటు కావలి మున్సిపాలిటీని పరిపాలించి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఎవ్వరు వచ్చినా వారిని టూవీలర్‌మీద కూర్చోబెట్టుకుని పనిచేసిన మంచి రాజకీయ నాయకుడు గ్రంధి యానాదిశెట్టి అన్నారు. అన్ని పార్టీలలో గ్రంధికి తెలియనివారంటూ లేరన్నారు. కావలి పట్టణంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పున:నిర్మాణంలో గ్రంధియానాదిశెట్టి చేసిన సేవలు వైశ్యజాతిలో నిలిచిపోతాయన్నారు. రాజకీయాలకు అతీతంగా వైశ్యులందరిని కలుపుకుని అమ్మవారి ఆలయాన్ని ఎంతో అత్యద్భుతంగా నిర్మించడంలో ఆయన చూపిన చొరవ, సాహసం వర్ణణాతీతమన్నారు. కావలి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ శాశ్విత గౌరవాధ్యక్షుడుగా గ్రంధి చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఇక ఈ ఆలయం ఒక వేదికగా మారనున్నదన్నారు. వైశ్యులు అందరూ ఒకేత్రాటిపై నిలబడి ఈ ఆలయాన్ని వేదికగా తీసుకుని ముందుకు నడవడం జరుగుతుందన్నారు. గ్రంధి యానాదిశెట్టి లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. గ్రంధి యానాదిశెట్టి అమర్‌రహే అంటూ వైశ్యనేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్, బిజెపి రాష్ట్రనేత, ఆలయ కమిటీ శాశ్విత గౌరవాధ్యక్షులు కందుకూరి వెంకటసత్యానారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు, వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కనమర్లపూడి వెంకటనారాయణ, బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యం, ఆలయ కమిటీ బాధ్యులు నల్లూరు రోశయ్య, పెంద్యాల వేమారావు, గాదంశెట్టి మధుసూధన్‌రావు, ఏల్చూరి రవి, బొగ్గవరపు వెంకటసత్యానారాయణ, పేరూరి లక్ష్మీనారాయణ, కందుకూరి బాబు, పొత్తూరు సురేంద్ర, మట్టా మల్లికార్జున, ఆలయ మేనేజర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## నంది వాహనంపై కొలువుదీరిన శివపార్వతులు

**మనుబోలు ఏప్రిల్ 13 ప్రభాతవార్త** సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మనుబోలు లోని బ్రహ్మేశ్వర ఆలయంలో శనివారంరాత్రి నంది వాహనంపై రంగు రంగుల పూలతో శివపార్వతులను మేళతాళాలు మంగళవాయిద్యాలు బాణసంచాలు నడుమ అత్యంత అద్భుతంగా కన్నులపండువగా స్వామి అమ్మవార్లను గ్రామంలో ఊరేగించారు కోలాటాలు కూచిపూడి భరతనాట్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి శ్రీరామశెట్టి మాల్యాద్రి లత దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిఅమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు







## బుచ్చిలో పెద్దఎత్తున ఈదురు గాలులు రోడ్డుపైన బడ్డ ఫ్లెక్సీలు

### - ప్రజలకు తృటిలో తప్పినప్రమాదం



**బుచ్చి ఏఫ్రిల్ 13 ప్రభాతవార్త** బుచ్చిలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. భయంకరంగా ఈదురుగాలులు వీచాయి.ఫ్లెక్స్ బోర్డులో రోడ్డుకి అడ్డంగా పడిపోయాయి.ఆ సమయంలో ప్రజలు ఎవ్వరు లేకుండా ఉండడంతో ప్రమాదం తప్పింది. పెనుగాలులు,దుమ్ము దూళి, దానికి తోడు విద్యుత్‌కి అంతరాయం ఏర్పడడంతోప్రజలు ఉలిక్కి పడ్డారు. విద్యుత్‌కి అంతరాయం ఏర్పడడంతో టౌన్ మొత్తం చీకటి మయం అయిపోయింది.ఏదైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన తరువాత కార్యక్రమం అయి పోయిన నాలుగు రోజులకు తీసి వేస్తే ఇటువంటి పరిస్థితులు వచ్చినసమయంలో ఇబ్బందులు ఉండవు. మున్సిఫల్ శాఖ అధికారులు స్పందించి ఫ్లెక్స్‌లు విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గాలులకు రోడ్డుకి అడ్డంగా పడిపోయిన తాటిచెట్టు

**నంగం ఏఫ్రిల్ 13 ప్రభాతవార్త** సంగం సమీపంలో కంద్రిక - రాంపు వద్ద మధ్యలో జాతీయ రహదారిపై గాలులకు తాటిచెట్టు విరిగి పడింది.దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ రాజేష్ స్దానికుల సహాయంతో తాటి చెట్టును తొలగించి ట్రాఫిక్ పును రుద్దించారు. ప్రయాణికులు ఎస్ఐకి ధన్యవాదాలు తెలిపారు.



## గుర్రపు డెక్కతో నిండిపోయిన పంట కాలువ

### - పట్టించుకోని ఎన్ఆర్జిఎస్ అధికారులు



**కొడవలూరు, విడవలూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రం ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో ఉన్న రైతు పంట కాలువ గుర్రపు డెక్కతో నిండిపోయింది. ఈ కాలువలో చెత్తాచెదారంతో పాటు గుర్రపు డెక్క పేరుకుపోయి మురిక నీరు నిల్వచేరి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే రోగులు ముక్కులు మూసుకుంటున్నారు. ఒకపక్క కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతపై వివిధ రకాల కార్యక్రమాలను ప్రవేశపెట్టి బహిరంగ సభల్లో తెలియజేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మరి మహాత్మా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువ పూడికతీత పనులకు వర్తించదా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పంట కాలువలో వచ్చే దుర్వాసన సంఘమిత్ర, హౌసింగ్ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు కూడా చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉండిపోయారు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కోలాహలంగా కోడూరు బీచ్

**తోటపల్లిగూడూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న కోడూరు బీచ్‌లో ఆదివారం చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దలు వృద్ధులు వరకు సముద్రంలో మునుగుతూ ఆటపాటలతో కోడూరు బీచ్ అంతా కోలాహలంగా మారింది. ప్రతివారం కోడూరు బీచ్‌కి వచ్చే పర్యాటకుల కంటే ఈ వారం పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. ఎందుకంటే టెన్త్ క్లాస్ పరీక్షలు పూర్తి కావడం ఇంటర్మీడియట్ రిజల్ట్ రావడంతో పిల్లల తల్లిదండ్రులు పిల్లలను బీచ్‌కి తీసుకువచ్చి సముద్రంలో స్నానాలు ఆచరించి తరువాత బీచ్ ఒడ్డునే ఉన్న మేరీమాత చర్చిలోకి వెళ్లి ప్రార్థనలు చేసుకుని అనంతరం వారి వారి గ్రామాలకు వెళ్లిపోతూ ఉంటారు. ఏప్రిల్ నెలలో 13వ తేదీ వచ్చిన ఈ ఆదివారం ఒక ప్రత్యేకత సంతరించుకుంది. అది ఏమిటంటే ఏప్రిల్ నెలలో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అయిపోవడం అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు రిజల్ట్ రావడం ఒక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆదివారం కొంత మంది ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులు సముద్ర స్నానాలు చేయించి పక్కనే ఉన్న మేరీమాత చర్చిలో ప్రార్థనలు చేయించి పిల్లలను వారి వారి ఇళ్లకు తీసుకెళ్లారు. పిల్లలు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో మేరీ మాత చర్చికి రావడంతో చర్చి ఫాదర్ ప్రత్యేక ప్రార్థనలు కూడా ఏర్పాటు చేయడం గమనార్హం. వచ్చిన భక్తులు చర్చిలో ఏర్పాటు చేసిన వసతులు చూసి చర్చి ఫాదర్‌ను అందరూ అభినందించారు.



## ఉదయగిరి దుర్గానికి నిప్పు

**ఉదయగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ఈ వేసవి కాలంలో ఉదయగిరి దు ర్గానికి మొట్టమొదటి సారిగా నిప్పు పెట్టారు. ఫలితంగా ఎన్నో వన్య ప్రాణులు, ఎన్నో విలువైన చెట్లు, కాలి బూడిదై పోతున్నాయి. ప్రతి సంవ త్సరం అటవీ శాఖ అధికా రులు అడ వికి దగ్గంగా ఉన్న గ్రామాలలో అవ గాహన సదస్సులు ఏర్పాటు చేస్తారు. అడవికి నిప్పు పెట్టడం వల్ల వచ్చే నష్టాలను వివరిస్తారు. కానీ నిప్పు పెట్టిన తరువాత పరిసర గ్రామాలలో ఉన్న పశువుల కాపరులు తీసుకువచ్చి విచారించడం మానేస్తారు. ఎక్కడైతే నిప్పు పెట్టారో ఆ పరిసర గ్రామాల పశువుల కాపరులను తీసుకువచ్చి నిప్పు పెట్టారో ఆ పరిసర గ్రామాల పశువుల కాపరులను తీసుకువచ్చి బైండోవర్ చేసుకుంటే మళ్లీ సంవత్సరం ఇలాంటి పరిస్థితి రాదు కదా అని స్థానికులు అంటున్నారు. ప్రతినిత్యం అడవి చుట్టూ కాపలా కాసే గార్డులు క్షేత్ర స్థాయి సిబ్బంది ఏం చేస్తున్నారా అంటూ పర్యావరణ ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. ఉదయగిరి దుర్గానికి నిప్పు పెట్టడంపై ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఉదంతా మళ్లీ పునరాగం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



## తాగునీటి చలివేందర్లు ఏర్పాటు చేయండి

**బిట్రగుంట ఏప్రిల్ 13ప్రభాతవార్త :** మండలంలో వేసవి తీవ్రతదృష్ట్యా ప్రధాన కూడలిలో దాహార్తి తీర్చేందుకు విరివిగా తాగునీటి చలివేందర్లు ఏర్పాట్లు చేయాలని ప్రజలుకోరుతున్నారు. స్వచ్ఛంద సంస్థలతోపాటు, పంచాయతీ పాలకులు కూడా దృష్టికేంద్రికరించాలని కోరుతున్నారు. ప్రధానంగా కప్పరాలతిప్ప, బోగోలు, ఇబ్రహీంపేట, మండల కార్యాలయాల వద్ద వీటి అవసరం ఎంతయినా ఉంది. దీనిపైన దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త** కోవూరు మండలంలో 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు గిరిజన కుటుంబాలకు నిర్వహించే స్పెషల్ ఆధార్ క్యాంపులో వారు పూర్తిస్థాయిలో సద్విని చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి రెడ్డితెలిపారు. కోవూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు గిరిజన కుటుంబాలకు సంబంధించి ఈ స్పెషల్ ఆధార్ క్యాంపులో నిర్వహిస్తున్నామన్నారు గిరిజనులకు ఉచితంగా నిర్వహించే ఈ ఆధార్ క్యాంపులను ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు ఈ స్పెషల్ ఆధార్ క్యాంపులను 15, 16 తేదీలలో ఎంపీడీవో కార్యాలయంలోనూ 16.17 పడుగుపాడు సచివాలయం లోను 18వ తేదీ ఇనమడుగు సచివాలయం 1 లోను లేగుంటపాడు సచివాలయంలోనూ 19తేదీ పోతిరెడ్డి పాలెం గ్రామ సచివాల నందు ఈ ఆధార్‌క్యాంప్‌లో జరుగు తాయ న్నారు.వీటిని ఆయా ప్రాంతంలో ఆధార్ కార్డు లేని గిరిజన కుటుంబాలు పూర్తిస్థాయిలో ఉపయో గించుకో వాలన్నారు ప్రస్తుతం నిర్వహించే ఆధార్ సేవలు పూర్తిగా ఉచితమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

## అంబేద్కర్ జయంతి కే ఏర్పాట్లు షురూ



**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త** కోవూరు లోని ప్రధాన రహదారి మండబయలు సెంటర్లో ఉన్న మహనీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం ఆ మహనీయుని135 వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు అంబేద్కర్ ప్యూర్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహానికి నూతన రంగులు ఏర్పాటు చేశారు విద్యుత్ దీపాలతో ఆప్రాం తాన్ని ప్రత్యేకంగా అలంకరించేలా చర్యలు తీసుకు న్నారు. సోమవారం ఆ మహనీయుని 135వ జయంతి సందర్భంగా భారీ స్థాయిలో ఆ ప్రాంతంలో అన్నదానం కూడా నిర్వహించడం జరుగుతుందని నిర్వా హకులు తెలిపారు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక బజాజ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహ వరకు భారీ స్థాయిలో పాదయాత్ర జరుగునని ఈ కార్యక్రమంలో దళిత మేధావులు మైనార్టీ నాయకులు అంబేద్కర్ వాదులు తప్పనిసరిగా హాజరై ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** : విడవలూరు గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చన, పూల అలంకారణ అర్చకులచే పూజలు చేశారు. భక్తులు వారి మొక్కలు తీర్చుకొనుటకు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యంగా సమర్పించారు. రాత్రి పూలంగి సేవ, పల్లకి సేవ, భజన భక్తమండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా భక్తులు వ్యవహరించారు.

## శ్రీకాకుళం సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు



**సైదాపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** సైదాపురంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడె మోక్రసీ జిల్లా కార్యాలయంలో ప్రజా సాంస్కృతిక కేతనం, అరుణోదయ వ్యవ స్థాపకుడు, శ్రీకాకుళ సాయుధ పోరాట యోధుడు పైలా వాసుదేవరావుల 15వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. సీపీఐ డివిజన్ కార్యదర్శి డీపీ పోలయ్య వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ కళ కోసం కాదు అని, ప్రజల కోసం అని భావించి జీవితాంతం పీడిత ప్రజల కోసం తన కళాన్ని గళాన్ని వినిపించిన మహనీయుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వర్లు అని అన్నారు. జానపద, ఒగ్గు కథ, బుర్ర కథల ద్వారా ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేశాడని గుర్తు చేశారు. శ్రామిక సంస్కృతిని గుర్తించి వారి మాటలనే పాటలుగా మలిచి దోపిడి వ్యవస్థపై తిరుగుబాటు జెండాను ఎగరేసిన ప్రజా కవి కానూరి అని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడి నుండి విముక్తి కోసం సాగిన శ్రీకాకుళ సాయుధ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని అన్నారు. ఆ పోరాట నాయకుల్లో ముఖ్యుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు అని అన్నారు, పైలా భారతదేశంలో భాగస్వామ్య, బూర్జువా, దళారీ వ్యవస్థను కూల్చడం ద్వారానే దేశంలో విప్లవం విజయవంతం అవుతుందని భావించి శ్రీకాకుళం సాయుధ పోరాటం ప్రారంభించారని తెలియజేశారు. సాయుధ పోరాటం మూలంగానే నాటి పాలకవర్గాలు భూ సంస్కరణ చట్టాలు, వెట్టిచాకిరి నిర్మూలన చట్టాలు తీసుకువచ్చాయని తెలియజేశారు. అమరవీరులు ఏ ఆశయం కోసం పోరాడి తమ విలువైన ప్రాణాలను అర్పించారో వారి బాటలో పయనించి వారు కలలుగన్న ఆశయాలను లక్ష్యాన్ని సాధించేందుకు పోరాటాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కే.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఏ.నాగమణి, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు ఏ.హరిబాబు, పి.పెంచలయ్య, పి.కోటయ్య, పి.శ్రీను పాల్గొన్నారు.

## నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**సీతారామపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** స్దానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం ఉదయం పది గంటలకు నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పార్టీలకు అతీతంగా మండలంలోని దళతనాయకులు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని జిల్లా మాలమహా నా యుడు ఉపాధ్యాక్షులు బొగ్గవరపురత్నం,మండల మాలమహా నాడు సీనియ ర్ నాయకులు మల్లారపుచెన్నకేశవులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయము

**బిట్రగుంట ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బోగోలు మండలం లో ఆదివారం ఈదుడుగాలుల కారణంగా విద్యుత్ సరఫరా లో తాత్కాలికంగా అంతరాయము కలిగింది. చెట్లు కొమ్మలు పడటంతో ఈ అంతరాయము కలిగినట్లు ట్రాన్సకో ఎఈ జడరాయి తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ముత్తుకూరు, ఏఫ్రిల్ 13, ప్రభాతవార్త** మం డలంలోని కృష్ణాపట్నం గ్రామంలో పంచాయితీ కార్యాలయం ఆవరణంలో తత్వజ్ఞ హాస్పిటల్ ట్రస్ట్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వ హించిన ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్, థైరాయిడ్,మలేరియా,టైపాయిడ్,డెంగ్యూ, చికెన్ గున్యూ, విష జ్వరాలు, తలనొప్పి (మైగ్రే న్), కీళ్ళవాతం,కీళ్ళనొప్పులు,కామెర్లు, గ్యాస్ ట్రబుల్, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించి న వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిభిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పసుపులేటి చంద్రశేఖర్, రాగాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభా యాత్ర




**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ శోభాయాత్రకు సంబంధించి బీజేపీ కరసేవకులు , ఇతర అభిమానులు పెద్ద ఎత్తున జై హనుమాన్ అంటూ ఆలయంలో ఆదివారం పూజా కార్యక్రమాలను నిర్వహించుకుని అక్కడి నుంచి నెల్లూరుకు భారీ మోటార్ సైకిళ్లలో జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ కాషాయ జెండాలు పట్టి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కోవూరు పురవీధుల్లో ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## ప్రసన్నను అభినందించిన శివుని



**కోవూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త** రాష్ట్ర వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోవూరు పట్టణ వైసిపి అధ్యక్షులు శివుని నర్సింహులు రెడ్డి కలసి పూల మొక్కతో ప్రత్యేకంగా అభినం దించారు.రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా శివుని ఆకాంక్షించారు

## రిటైర్ మాజీ సైనికులతో సమీక్షా



నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 1 ప్రభాతవార్త:త్రివిధ దళాలలో పనిచేసి రిటైర్ అయిన తరువాత మాజీ సైనికుల కేటగిరి లో వివిధ సంస్థలలో పని చేస్తున్న మాజీ సైనికులకు జిల్లా సైనిక భవన్ వద్ద ఆది వారం ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన అవగాహన సద౯స్సు ను జిల్లా సైనిక అధికారి జి. హరికృష్ణ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిస్టమ్ ఫర్ పెన్షన్ అడ్మినిస్టేషన్ (రక్షక్ )ఎస్ .పి.ఎ .ఆర్ .ఎస్ .హెచ్ వివిధ గ్రాంట్‌లు, కామన్ సర్వీస్‌సెంటర్ ఏర్పాటు మొదలైన విష యాలపై అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్ర మంలో పాల్గొన్న మాజీ సైనికులు అసోషియేషన్ ప్రెసిడెంట్ కళాధర్, హోసింగ్ సొసైటీ డైరెక్టర్ బి.జె. రెడ్డి , మాజీ సైనికులు పాల్గొన్నారు

## డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన చలివేంద్ర ప్రారంభం



**నెల్లూరు,ఎప్రిల్ 13 ప్రభాతవార్త విద్య** ప్రముఖ సంఘసంస్కర్త డొక్కా సీతమ్మ స్ఫూర్తితో తమ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లి కార్జున యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నాగరంలోని స్థానిక జి ఎన్ టి రోడ్డులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగా వేసవి తాపానికి ప్రజలు గురికాకుండా,తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనిని పాదాచారులు, వాహన చోదకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ఎలాంటి కార్యక్రమాల కైనా సిద్ధం గా ఉన్నామన్నారు.ప్రజలు గత ఎన్నికల్లో మాపై చూపిన ప్రేమ అభిమానాలు ఎన్నటికీ మరువ లేమన్నారు. ఈ కార్యక్రమంలోగునుకుల కిషోర్,పి చంద్రశేఖరెడ్డి, ఆఫీస్ ఇంచార్జి జమీర్,సుధామాధవ్,అనుదీప్ రెడ్డి, ఖరీం, వెంకట్ తాల్లూరి, వర్షాచలం రాజేష్, దాసరి పోలయ్య, పవన్, మనోజ్, హరి, పి శ్రీకాంత్, అనిల్, చంటి, మహేష్, ప్రసన్న, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీఆర్ లో తల్లిదండ్రుల సమావేశం




**నెల్లూరు,ఎప్రిల్ 13ప్రభాతవార్త విద్య** తల్లిదండ్రులు పిల్లల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని రిటైర్డ్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్. నరసయ్య పేర్కొన్నారు. ఆదివారం నగరం లోని స్థానిక సత్యనారా యణ పురంలోని ఎస్.వి.ఆర్.స్కూలు నందు ఆదివారం ఉదయం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువువేనని, అటువంటి చదువును తక్కువ ఫీజుతో అందిస్తున్న ఎస్.వి.ఆర్.స్కూలు యాజమాన్యం అభినందనీయులని కొనియాడారు. స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి సెలవల్లో పిల్లలను మొబైల్స్ కి దూరంగా ఉంచి, వారి అభిరుచిని గమనించి, పిల్లలు ఆట, పాటల్లో చురుగ్గా ఉండే విధంగా ప్రోత్స హించాలని కోరారు. అనంతరం గత సంవత్సరం స్కూలులో 10వ తరగతి చదివి, ఈసంవత్సరం ఇంటర్‌లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, మురళీమోహన్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కావలి నారాయణ విద్యార్థుల ప్రభంజనం



**కావలిరూరల్, ఏప్రిల్13 ప్రభాతవార్త** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కావలి నారాయణ కళా శాల విద్యార్థులు అత్యధిక మా ర్కులు సాధించి ప్రభంజనం సృ ష్టించారు. సీనియర్ ఎంపిసి విభా గంలో జిల్లా గీతాసాత్విక 990, జి.సాయిహర్షిత్ 988, చరిత 985, మానస్‌చంద్ర 984, జి.రోషిని 984, బి.హిమజ 984, కె.మధుప్రియ 983, ఎం.పావని 983, ఎం.గీతాంజలి 982, ఎ.వైష్ణవి 981, జె.అమూల్యలక్ష్మి 981, మార్కులు సాధించడం జరిగింది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో జి. కావ్యదీపిక 464, కె.కౌషిక్ 464, మార్కులతో ప్రథమస్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్‌లో 460 మార్కులు పైగా పది మంది విద్యార్థులు సాధించడం జరిగింది. 450 మార్కులకు పైగా 38 మంది విద్యా ర్థులు సాధించడం జరిగింది. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను నారాయణ కళాశాలల జియం విజయభాస్కర్‌రెడ్డి, ఎజిఎంబాలకృష్ణారెడ్డి, డీన్‌సుధాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్‌ఎస్.నాగిరెడ్డిలు అభినం దించడం జరిగింది.

**-జెఈఈ మెయిన్స్‌లోనూ నారాయణ విద్యార్థుల ప్రభంజనం...** ఇటీవల విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్స్‌లో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడమే కాకుండా ఫిబ్రవరి నెలలో విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్స్‌లోకూడా కొండా రామ్‌చరణ్ 96.7, మహిసంతోష్ 92.9, మానస్‌చంద్ర 92.08, నిదిష 90.91, బి.స్నేహ 88.84, జి.సాయిహర్షిత్ 87.05, రాజసేహాన్, 81.99 పర్సెంటలతో విజయదుందుభి మోగించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగిరెడ్డి తెలియచేశారు.